

మంత్రి తలసానికి గణపతి ప్రసాదం అందజేత

ఖైరతాబాద్‌లో కొలువుదీరిన శ్రీ దశ మహా విద్యాగణపతికి నివేదించిన ప్రసాదం, రుద్రాక్షలను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు మహేశ్ యాదవ్ ఆదివారం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో సాయి సుప్రిత్ యాదవ్, కుమార్ యాదవ్ ఉన్నారు. – ఖైరతాబాద్, అక్టోబర్ 1

### మంత్రి తలసాని పుట్టిన రోజును పురస్కరించుకొని..

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు



ఆదయ్యనగర్‌లోని క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తలసాని సాయి కిరణ్ యాదవ్

మారేడ్‌పల్లి, అక్టోబర్ 1: రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని...అక్టోబర్ 6న అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ తెలిపారు. ఈ నెల 3,4,5,6వ తేదీల్లో తలసాని ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసాని చాలెంజ్ కఫ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను గ్యాస్ మండిలో వాలీ బాల్ మైదానంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆదివారం మోండా డివిజన్ ఆదయ్యనగర్ లోని గ్యాస్ మండి లోని వాలీబాల్ మైదానంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తలసాని సాయి కిరణ్ యాదవ్ మాట్లాడుతూ... 3న టోర్నమెంట్‌ను స్పోర్ట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్ ప్రారంభిస్తారని, 6న ముగుస్తాయని వెల్లడించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రతి సంవత్సరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మెన్స్ 6, ఉమెన్స్ 5, మొత్తం 11 టీంలు పాల్గొంటాయని చెప్పారు. ఈ పోటీల్లో విజేతలకు ట్రోఫీతో పాటు నగదు బహుమతులను అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ కోచ్ నందు, సికింద్రాబాద్ గణపతి ఆలయం చైర్మన్ ఓదేల సత్యానారయణ, బీఆర్ఎస్ నాయకులు ఆకుల హరికృష్ణ, నాగులు తదితరులు పాల్గొన్నారు.




మెట్టుగూడలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేస్తున్న మెట్టుగూడ కార్పొరేటర్ రాసురి సునీత తదితరులు

### డీఎస్సీ-2008 ఎస్‌జీటీలో నష్టపోయిన బీఈడీ మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలి

కవాడిగూడ, అక్టోబర్ 1: డీఎస్సీ–2008 ఎస్‌జీటీలో నష్టపోయిన బీఈడీ మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలను ఇవ్వాలని డీఎస్సీ–2008 బీఈడీ మెరిట్ క్యాండిడేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ చావ్లా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ డీఎస్సీ–2008 ఎస్‌జీటీలో నష్టపోయిన బీఈడీ మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని 2016 వరంగల్ మహాసభలో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

### కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి. లాస్యనందిత

మారేడ్‌పల్లి, అక్టోబర్ 1: ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జి. లాస్యనందిత అన్నారు. ఆదివారం కంటోన్మెంట్ ఐదవ వార్డు మహాత్మా గాంధీనగర్ బస్తీలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జి. లాస్యనందిత ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు డప్పుచప్పుళ్లతో లాస్యనందితకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అభ్యర్థి లాస్యనందిత మాట్లాడుతూ....బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని అన్నారు. కంటోన్మెంట్‌లో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కోట్ల రూపాయల నిధుల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే జి. సాయన్న కంటోన్మెంట్ ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బస్తీ,కాలనీల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సాయన్నను ప్రజలందరూ ఏవిధంగా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించారో...అదేవిధంగా తనను కూడా ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను అభ్యర్థి జి. లాస్యనందిత దృష్టికి స్థానిక ప్రజలు తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎ స్‌నాయకులు పెద్దాల నర్సింహా, శ్రీహరి, నివేదిత, గంట రాజు, తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ మహత్మాగాంధీనగర్ బస్తీలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందిత,బీఆర్ఎస్ నాయకులు





మిలాద్ ఉన్ నబీలో.. మిలాద్ ఉన్ నబీ ర్యాలీని ఆదివారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.వారాసిగూడ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. – సికింద్రాబాద్,అక్టోబర్1

# నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం

- ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి,అక్టోబర్1: ముషీరాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలసుకుంటూ సమస్యలను పరిష్కరించామని వివరించారు. రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లి హెచ్‌ఐజీలో ఆదివారం ఎమ్మెల్యే పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. వెంటనే స్పదించిన ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కోట్లాది రూపాయిలతో నూతన డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ , వీడీసీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగంనాయకుడు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోజస్, మన్నె దామోదర్ రెడ్డి, నాయకులు బబ్లూ, రమేశ్‌రెడ్డి, నాగభూషణం, ముచ్చకుర్తి ప్రభాకర ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.



డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

### దివ్యాంగులకు 4శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

చిక్కడపల్లి,అక్టోబర్1: దివ్యాంగులకు ప్రమోషన్లల్లో 4శాతం రిజర్వేషన్లు పక్కగా అమలు అయ్యేలా చేయాలని దివ్యాంగ ఉద్యోగుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం సాయంత్రం చిక్కడపల్లి నగర గ్రంథాలయంలో నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు షేక్ హబీబ్ మాట్లాడుతూ.. జీఓ 317 ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జి.రాజవర్దన్, అసోసియేట్ ప్రెసిడెంట్ బండినాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

### కీలక ప్రాజెక్టుల రూపకర్త మోక్షగుండం విశ్వేశ్వరయ్య

ముషీరాబాద్, అక్టోబర్ 1: ఆధు నిక భారత దేశంలో పలు కీలక ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన మహనీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచా రి అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూ ర్వ మహనీయుల యాదిలో భాగం గా ఆదివారం భారతరత్న మోక్షగుం డం విశ్వేశ్వరయ్య సంస్మరణ సభ జరిగింది.

ఈ కార్యక్రమంలో మధుసూదనాచారి ముఖ్య అతిథిగా పాల్గొ ని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.